వైట్ కాలర్ నేరగాళ్లను తలదన్నారు..బురిడీ బాబాలకే బాబులయ్యారు..స్కామ్‌స్టర్లకే మాస్టర్లు అయ్యారు..ఆన్‌లైన్ అడ్డాగా దోపిడీకి తెరతీశారు. కంటికి కనిపించకుండానే జేబుకు కత్తెరేస్తూ గుల్ల చేస్తున్నారు. యువత బలహీనతలను, మధ్యతరగతి ఆశలను ఆసరాగా చేసుకుని నెట్టింట్లో నిట్టనిలువునా దోపిడీ చేస్తున్నారు. ఆన్‌లైన్ మోసాలతో కోట్లు కొల్లగొడుతున్న హైటెక్ మోసగాళ్లు ఎప్పుడు ఏ రూపంలో ఎవరికి టోపీ వేస్తారో తెలియని పరిస్థితి. ఆన్‌లైన్ మోసాల్లో బాధితుల్లో అత్యధికులు నోరుమెదపకపోవడంతో సైబర్ నేరగాళ్లు విశృంఖలంగా చెలరేగుతున్నారు.

ఆన్‌లైన్ వల

యువత విలవిల

- లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్న బాధితులు
- పరువుపోతుందని మిన్నకుంటున్న వైనం
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

ప్యారక వాసుదేవాచారి

'నాపేరు నిశా... వయసు 21... మీతో స్నేహం చేయాలనుంది. హాట్‌హాట్‌గా మాట్లాడాలని ఉంది. వెయిట్ చేస్తున్నా... వెంటనే ఈ నంబర్‌కు కాల్ చేయండి'...

'బ్యూటిఫుల్ గర్ల్స్ ...ఫొటోలు, బాయ్‌ఫ్రెండ్‌తో గడిపిన విజువల్స్ చూడాలని ఉందా. వెంటనే ఈ సైట్‌కు లాగిన్ కండి'..'మీ ఫోన్ నంబర్‌కు లక్కీ డ్రా తగిలింది, రెండు కోట్ల విదేశీ డాలర్లు మీ సొంతం అయ్యాయి. వెంటనే మాకు కాంటాక్ట్ కండి'.. ఇలాంటి మెసేజ్‌లు వేలాది ఫోన్ నంబర్లకు ప్రతి రోజూ వస్తున్నాయి. ఒక రోజు కాదనుకుంటే మరో రోజు వీటిని చూస్తున్న అమాయక యువకులు, మధ్య వయస్కులలో చాలా మంది ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడుతున్నారు. ఇందులో యువతీ యువకులే కాదు వయసు మీరిన వారు సైతం బలిపశువులు అవుతున్నారు. ఆన్‌లైన్‌లో వస్తున్న ఇలాంటి మెసేజ్‌లను తొలి సారిగా చూసి ఇందులో ఎలాంటి నిజం ఉండదులే అనుకొని చాలా మంది ఊరుకుంటున్నారు. కానీ తమ సెల్‌ఫోన్లకు ఇలాంటి మెసేజ్‌లు తరచూ రావడంతో నిజానికి ఇందులో ఏమైనా ఉన్నదా అనుకొని వచ్చిన మెసేజ్‌లో ఉన్న సమాచారం ఆధారంగా ఫాలో అవుతున్న వారు చివరికి లక్షల్లో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కొందరు ధైర్యం చేసి పోలీసు స్టేషన్‌కు వెళ్తుండగా చాలా మంది డబ్బులు పోయాయి... విషయం బయట పడితే పరువు కూడా పోతుందని తమకు జరిగిన అన్యాయాన్ని గొంతు దాటనివ్వడం లేదు. నా పేరు నిషా నేను ఒంటరిగా ఉంటున్నాను. మీతో స్నేహం చేయదలిచాను, వెంటనే ఫోన్ చేస్తే హాట్ హాట్‌గా మాట్లాడుకోవచ్చు, మీ బోర్ కూడా పోతుందని రెచ్చగొట్టే సంభాషణలతో ఈ మధ్య కాలంలో సెల్‌ఫోన్‌లకు మెసేజ్‌లు వస్తున్నాయి. వెంటనే మాట్లాడమంటూ ఒక నంబరు కూడా ఇస్తున్నారు. ఈ మెసేజ్ వలలో పడి ఫోన్ చేస్తన్న వారికి అవతలి వైపు నుంచి ఒక మహిళ గొంతు పలుకరిస్తుంది. ఆ విధంగా వారిని రెచ్చగొట్టి గంటల కొద్ది మాట్లాడేలా చేస్తారు. చివరికి ప్రతి నిమిషానికి పది నుంచి ఇరవై రూపాయలు చార్జి పడి చేతి చిలుము వదిలించుకోవడం బాధితుడి పని అవుతున్నది. పురుషులే కాదు స్త్రీలు కూడా ఇలాంటి ఫోన్ల వలలో పడుతున్నారు. స్త్రీలు కాల్ చేస్తే అవతలి వైపు నుంచి పురుషకంఠం జవాబు ఇస్తుంది. కొన్ని రోజులు ఈ వ్యవహారం సాగాక హఠాత్తుగా అవతలి వైపు నుంచి తమకు గిఫ్ట్ అంటు ఫర్మానాలు మొదలవుతాయి. అప్పటికే వారి మధురమైన కంఠం మాయలో పడ్డ యువత కోరిన బహుమతులు అది ఎంత విలువైనదైనా సదరు మాయలేడీల చిరునామాలకు పంపుతున్నారు. ఈ విధంగా మోస పోయిన హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన కొందరు యువకులు పోలీసు స్టేషన్లకు వెళితే ఇందులో చీటింగ్ ఏముంది, వాళ్లుఫోన్ చేశారు, మీరు మాట్లాడారు అంతే ఇది ఏ విధంగానూ చీటింగ్ కాదంటూ పోలీసులు తెగేసి చెప్పారని తెలిసింది. ఇలాంటి బాధితుల దారిలోనే ప్రతి రోజూ కొన్ని వందల మంది యువకులు జేబులకు చిల్లు పెట్టుకుంటున్నారని సైబర్‌క్రైమ్ విభాగానికి చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. ఇక శృంగార దృశ్యాల మెసేజ్‌ల బారిన కూడా వందలాది మంది పడుతున్నారు. సెల్‌ఫోన్లలో బ్యూటిఫుల్ బాలీవుడ్ గర్ల్స్, హాలీవుడ్ యాక్టర్స్, వారి శృంగార ఫోటోలు, బాయ్‌ఫ్రెండ్స్‌తో వారివిజువల్స్ చూడటానికి వెంటనే లాగిన్‌కండి అంటూ కొన్ని సైట్‌లతో కూడిన మెసేజ్‌లు ఈ మధ్య కాలంలో చాలా మంది సెల్‌ఫోన్స్‌కు వస్తున్నాయి. వీటిని చూడగానే అసక్తి కలిగిన యువత సదరు సైట్స్‌ని చూసి తీవ్రమైన మానసిక ధౌర్భల్యానికి గురి అవుతున్నది. కొన్ని సైట్లు తెరవాలంటే దానికి అవసరమైన డబ్బులను కూడా ఆన్‌లైన్‌లో చెల్లించి మరీ తమ చేతి చిలుమును సదరు యువకులు వదిలించుకుంటున్నారు. దారుణమేమంటే 13, 14, 15, 16 ఏండ్ల వయసులోని బాలబాలికలు సైతం ఇలాంటి మెసేజ్‌లను చూసి వికృతశృంగార సైట్స్‌లోకి వెళ్తుండటం తల్లిదండ్రులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇంట్లో పెద్ద వాళ్లు తమ పనులలో బిజీగా ఉండటం, సెల్‌లో నెట్ కనెక్షన్ ఉండటంతో వాటి ఆధారంగా పిల్లలు మొదలుకుని అనేక మంది యువతీ యువకులు వీటి బారిన పడుతున్నారు. కాగా కొన్ని సందర్భాల్లోనే కొందరు తల్లిదండ్రులు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్తుండగా, చాలా మంది ఈ విషయం తెలిసినా బయటకు చెప్పుకుంటే పరువుపోతుందని మిన్నకుంటున్నారని పోలీసు అధికారులే అంటున్నారు. ఇక ఇటీవలి కాలంలో అనేక మందిని మోసపు వలలో ఇరికిస్తున్న ది మీ ఫోన్ నంబర్‌కు లక్షల రూపాయల లాటరీ తగిలిందనే మెసేజ్. ఈ మెసేజ్ పట్ల పేరాశ కలిగిన అనేక మంది స్పందిస్తూ తమ జేబులకు వేల రూపాయల చిల్లులు పెట్టుకుంటున్నారు. మీ నంబర్‌కు తాము వేసిన లాటరీలో యాభై లక్షల రూపాయలు తగిలాయని, దాన్ని తీసుకోవడానికి వెంటనే తమను సంప్రదించాలని మోసగాళ్ల నుంచి వారి నంబర్‌తో మెసేజ్ వస్తున్నది. దాన్ని విశ్వసించి కాల్ చేస్తే ఈ డబ్బు యూఎస్ డాలర్‌తో కూడిందని దాన్ని మన దేశానికి తీసుకు రావడానికి కస్టమ్స్ సుంకం కట్టాలని, దాన్ని వెంటనే తాము పేర్కొన్న అకౌంట్ నంబర్‌లో వేస్తే మీ డబ్బులు మీ చిరునామాకే వస్తాయని నమ్మ బలుకుతున్నారు. అది నమ్మి వారు అడిగిన డబ్బులు వారిచ్చిన అకౌంట్‌లో బాధితులు వేస్తున్నారు. తిరిగి రెండో రోజు వారికి మోసగాళ్ల నుంచి మరో కాల్ వస్తున్నది. ఆ డబ్బు సరిపోదని విదేశాంగ శాఖ నుంచి నో ఆబ్జెక్షన్ తీసుకోవడానికి మరో లక్ష అకౌంట్‌లో వేయమని కోరడం, వీళ్లు వేయడం జరిగిపోతున్నది. ఇక లక్షల డాలర్లు తమ చేతికి అందుతాయని ఎదురు చూసి తాము మోసపోయామని తెలుసుకోవడానికి బాధితులకు అట్టే సమయం పట్టడం లేదు.

ఇలాంటి మోసాలకు సంబంధించి ప్రతి రోజూ రెండు డజన్లకు పైగా హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అవుతున్నాయి. ఈ విధమైన మోసాలపై నెలకు ఒక హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లతో పాటు సీఐడీ సైబర్ క్రైమ్ విభాగంలో రెండు నుంచి మూడు వందల కేసులు నమోదు అవుతున్నాయి. ఇలాంటి మోసాలపై తమకు వచ్చిన ఫిర్యాదులను దర్యాప్తు జరుపుతున్నామని, కొందరు నేరస్తులను కూడా అరెస్టు చేశామని ఈ సందర్భంగా సీఐడీ సైబర్ క్రైమ్ ఎస్పీ ఉక్కలం రామ్మోహన్‌రావు 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ తెలిపారు. ముఖ్యంగా ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిలో నైజీరియన్ చీటర్స్ ఎక్కువగా ఉన్నారని తెలిపారు. తర్వాత దేశవాళి ఆన్‌లైన్ మోసగాళ్లు కూడా ఈ నేరాలకు ఎక్కువగా పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. చాలా సార్లు తాము ఇలాంటి మోసగాళ్ల గురించి హెచ్చరిస్తున్నా ఫలితం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై కొంత కన్నేసి ఉంచాలని, జరుగుతున్న ఇలాంటి మోసాలపై వారికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇలాంటి మోసాలపై తమకు ఫిర్యాదు లు వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న ఆన్‌లైన్ మోసగాళ్ల బాధితులు ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నారు. కాని పట్టుబడుతున్న వారి సంఖ్య తక్కువే. అయితే పట్టుపడ్డ సైబర్‌క్రైమ్ నేరగాళ్లకు పడుతున్న శిక్షలు కూడా తక్కువే. జాతీయ క్రైమ్ రికార్డు బ్యూరో లెక్కల ప్రకారం 2015 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 9632 కేసులు సైబర్ క్రైమ్‌కు సంబంధించి నమోదు కాగా, ఇందులో నమోదైన శిక్షల శాతం 0.07 శాతమే. అందులోను 77 మంది నేరస్తులకు మాత్రమే శిక్షలు పడ్డాయి. ఇక ప్రముఖ ఐటీ కేంద్రంగా నిలిచిన బెంగుళూరు నగరంలో గతేడాది అనేక కేసులు నమోదు కాగా ఒక్కరికి కూడా శిక్ష పడలేదని ఎన్‌సీఆర్‌బీ లెక్కలు చెబుతున్నాయి. దీనికి సాంకేతికంగా అనేక కారణాలు ఉన్నాయని సైబర్‌క్రైమ్ పోలీసు అధికారులు చెబుతున్నారు. కాగా మరి కొన్ని కేసులు ఇంకా ట్రయల్ దశలోనే ఉన్నాయని వాటిలో ఖచ్చితంగా నిందితులకు శిక్షలు పడటం ఖాయమని వారు భరోసా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఇటు తల్లి దండ్రులు, అటు విద్యార్థులు, యువతీ యువకులు ఆన్‌లైన్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు.

'రేపు సామూహిక యోగా శిక్షణ శిబిరం'

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంగళవారం ప్రభుత్వం సామూహిక యోగా శిబిరాన్ని నిర్వహించనుంది. ఆరోగ్యం, సద్భావన, శాంతి, సామరస్యం లక్ష్యంగా అకుంఠిత దీక్షతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు వైద్యశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారి, ఆయుష్ కమిషనర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ రెండో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటలకు జరిగే యోగా శిక్షణ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహిస్తుండగా, డిప్యూటీ సీఎం సీఎం మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశేశ్వర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయరు మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబా తదితరులు పాల్గొననున్నారు. ఆసక్తిగల వారందరూ ఈ సామూహిక యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనవచ్చు.

Edelweiss Ideas create, values protect

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN No. U67100MH2007PLC174759
ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సి.ఎస్.టి.రోడ్, కలినా, ముంబాయి-400 098.

అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన
మెసర్స్ రిషికాన్ డెవలపర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ("రుణగ్రహీత") యొక్క రుణాల కొరకు
శ్రీ వి.జయప్రకాశ్ నారాయణ ద్వారా తాకట్టుపెట్టిన ఆస్తులు ("సెక్యూర్డ్ అసెట్స్") యొక్క అమ్మకం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI చట్టం") క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ EARC యొక్క అధీకృత అధికారి (ఏ.ఓ)తో భౌతికంగా స్వాధీనంలోగల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్ 2002") యొక్క రూల్స్, 6, 7, 8 & 9తో చదవగల SARFAESI చట్టం యొక్క నియమాలను అనుసరించి **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే"** ప్రాతిపదికన దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకం కొరకు **మెసర్స్ రిషికాన్ డెవలపర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సెక్యూర్డ్ క్రెడిటర్‌గా EARC ట్రస్ట్-ఎస్‌సి 47 ట్రస్ట్ (EARC) యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ద్వారా సీల్డు కవర్లలో ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు.

రుణగ్రహీత వివరాలు:	రుణగ్రహీత: మెసర్స్ రిషికాన్ డెవలపర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్-ఫ్లాట్ నం.301, జ్యోతి ప్యాలెస్, ప్లాట్ నం.15, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
బాకీపడిన మొత్తం	30.11.2012 నాటికి రూ.2,63,39,778/- & తదుపరి వడ్డీ మరియు దానిపై ఖర్చులు
ఆస్తి వివరాలు:	శ్రీ వి. జయప్రకాశ్ నారాయణకు చెందిన దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ వద్దగల ప్లాట్ నం.49పై మున్సిపల్ నంబరు 6-3-668/10/49 కలిగిన 6400చ.అ.ల యొక్క ప్లింత్ ఏరియాతో 290 చ.గ.ల లేదా 242.44 చ.మీ.ల విస్తీర్ణపు నివాసిత ఇంటి మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల రోడ్డు; దక్షిణం: ఇంటి నం.6-3-668/10/38 & 6-3-668/10/47; తూర్పు: ఇంటి నం.6-3-668/10/48; పడమర: ఇంటి నం.6-3-668/10/37
రిజర్వు ధర: రూ.300 లక్షలు	ధరావత్తు (ఇఎండి): రూ.30 లక్షలు
తనిఖీచేయు తేది:	11 జులై, 2016 (సోమవారం) ఉ.10గం.-మ.12 గం.ల మధ్య
బిడ్లు దాఖలుచేయు & తెరుచు తేది:	బిడ్ పత్రం ప్రకారం సీల్డు బిడ్లను **29 జులై, 2016 (శుక్రవారం)**న **సా.4.00గం.లకు లేదా అలోగా** దాఖలుచేయవలెను. ఇడెల్‌వీస్ ఆఫీస్ (ఇడెల్‌వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్), 2వ అంతస్తు, ఎం.బి.టవర్స్, ప్లాట్ నం.5, రోడ్ నం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 వద్ద **1 ఆగస్టు, 2016 (సోమవారం) ఉ.11.00గం.లకు**

నియమ&నిబంధనలు: బిడ్లు తెరువబడును.

1) EARC ట్రస్ట్-ఎస్‌సి 47 యొక్క ట్రస్టీగా సమర్థవంతంగా దీని వ్యవహరిస్తున్న సెక్యూర్డ్ క్రెడిటర్ అనగా EARC తరఫున "ఎక్కడి ఉన్నది అక్కడ అలాగే" మరియు "నో కోర్స్ ప్రాతిపదికన" సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం నిర్వహించబడును.
2) వేలం అమ్మకం యొక్క నియమనిబంధనల వివరాలతోకూడిన బిడ్ పత్రాలను ఏదేని పని రోజున 25 జూన్, 2016 మరియు 28 జులై, 2016 మధ్యలో ఉ.10.30 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో అభ్యర్థనపై అధీకృత అధికారి నుండి పొందవచ్చును.
3) నిర్దిష్ట కొనుగోలుదారుల కొరకు సెక్యూర్డ్ ఆస్తులు 11 జులై, 2016 (సోమవారం) ఉ.10గం.ల నుండి మ.12గం.ల మధ్యలో తనిఖీ నిమిత్తం ఉంచబడును.
4) బిడ్ పత్రం ప్రకారం సీల్డు బిడ్లను ముంబాయి వద్ద చెల్లుబాటగునట్లుగా **'ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్'** వారిపేరున షెడ్యూల్ బ్యాంకుండి తీసిన ధరావత్తు మొత్తం కొరకు డిమాండ్ డ్రాఫ్ట్‌తోపాటుగా ఇడెల్‌వీస్ ఆఫీస్ (ఇడెల్‌వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్), 2వ అంతస్తు, ఎం.బి.టవర్స్, ప్లాట్ నం.5, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034 వద్ద **29 జులై, 2016 (శుక్రవారం)**న **సా.4.00గం.లకు లేదా అలోగా దాఖలుచేయవలెను**. ఆసక్తిగల పార్టీలు RTGS రూపంలో EARC యొక్క ఖాతాకు ధరావత్తు మొత్తాన్ని బదిలీ చేయవచ్చును. ఒక్కసారి బిడ్డరుదారు ద్వారా బిడ్ దాఖలుచేయబడితే, వాటిని ఉపసంహరించుటకు వీలుండదు.
5) వేలంలో పాల్గొను మరియు హాజరగు బిడ్డరుదారులు లేదా వారి ప్రతినిధులు, తగిన అధికారి సమక్షంలో ఇడెల్‌వీస్ ఆఫీస్ (ఇడెల్‌వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్), 2వ అంతస్తు, ఎం.బి.టవర్స్, ప్లాట్ నం.5, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034 వద్ద **1 ఆగస్టు, 2016 (సోమవారం) ఉ.11.00గం.లకు** బిడ్లు తెరువబడును.
6) రిజర్వు ధర మరియు ఆపైన బిడ్ బిడ్ దాఖలుచేసిన బిడ్డరుదారులను మాత్రమే వేలం ప్రొసీడింగ్స్‌లో అనుమతిస్తారు మరియు రిజర్వు ధర కంటే తక్కువకు దాఖలుచేసిన బిడ్ తిరస్కరించబడును. బిడ్లను తెరిచిన తరువాత ఇంటర్‌సే బిడ్డింగ్ నిర్వహించబడును. ఏదైనప్పటికీ, ఈ మొదటి 3 బిడ్డరుదారులకు మాత్రమే పరిమితమవును.
7) ధరావత్తుకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. అధీకృత అధికారి బిడ్లు తెరుచు తేది నుండి 15 రోజుల వరకు మొదటి ఇద్దరు బిడ్డరుదారుల ధరావత్తును నిలుపుకోవచ్చును.
8) సఫలీకృత బిడ్డరుదారు అమ్మకం నిర్ధారణ వెంటనే అమ్మకం ధరలో **25%ను** డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అమ్మకం ధర యొక్క మిగిలిన మొత్తాలను అమ్మకం నిర్ధార యొక్క **15 రోజులోపు** చెల్లించాల్సి ఉంటుంది. నిర్దిష్ట కాలవ్యవధిలోపు మిలిగిన మొత్తాలను డిపాజిట్ చేయుటలో విఫలంచెందినచో, సఫలీకృత బిడ్డరుదారుచే డిపాజిట్‌చేసిన ధరావత్తు/పూర్తి మొత్తం జప్తుచేయబడును మరియు అందుకు సంబంధించి EARCపై వ్యతిరేకంగా ఎలాంటి క్లైమ్‌లు అనుమతించబడవు.
9) ఎటువంటి ముందస్తు నోటీసు/ ఎటువంటి కారణాలు తెలుపకుండానే అమ్మకం యొక్క నియమనిబంధనలను మార్చు/ వాయిదావేయు/ రద్దుచేయు లేదా ఏదేని లేదా అన్ని బిడ్లను అనుమతించు లేదా తిరస్కరించు సంపూర్ణ హక్కును అధీకృత అధికారి కలిగియుందురు. అన్ని బిడ్లు తిరస్కరించబడిన విషయంలో, సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం కొరకు ఏదేని బిడ్డరుదారులు లేదా ఇతర పార్టీలకు అధీకృత అధికారి బదలాయిస్తారు. అధీకృత అధికారిదే తుది నిర్ణయం మరియు దానికి కట్టుబడిఉండాలి.
10) సెక్యూర్డ్ క్రెడిటర్ వారిపేరున తాకట్టుదారుచే తాకట్టుపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తులు బిడ్ పత్రంలో పేర్కొనబడినవి. అధీకృత అధికారి వారికి ఉన్నంత సమాచారము మేరకు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు సత్యమైనవి మరియు సరియైనవి. ఆసక్తిగల పార్టీలు బిడ్స్ సమర్పించుటకు ముందు సెక్యూర్డ్ అసెట్స్ యొక్క వివరాలను పరిశీలించుకోవలసిందిగా కోరబడుచున్నది.
11) సెక్యూర్డ్ అసెట్స్ అనునది సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క చార్జీలు మరియు రుణభారాలు లేకుండా విక్రయించబడును.
12) గెలుపొందిన బిడ్డరు స్థిరాస్తి బదిలీ కొరకు అవసరమైన ఖర్చులన్ని అనగా స్టాంప్ డ్యూటీ వ్యయాలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు మరియు ఇతర ఇన్సిడెంటల్ ఖర్చులు మరియు పన్నులు వంటి భరించవలసి ఉంటుంది.
13) EARC లేదా EARC యొక్క అధీకృత అధికారి సెక్యూర్డు అసెట్స్‌కు సంబంధించిన ఏదేని చార్జీ, హక్కు, రుణభారాలు, ఆస్తి పన్ను లేదా ప్రభుత్వంనకు లేదా ఏదేని సంస్థకు ఏదేని బాకీలకు సంబంధించి బాధ్యత వహించరు.
14) పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ప్రస్తుతం సెక్యూర్డు క్రెడిటర్ యొక్క ఆధీనంలో ఉన్నవి. వేలం అమ్మకం ముగిసిన తరువాత మరియు పూర్తి అమ్మకంను పరిగణలోకి తీసుకొన్న తరువాత, ఇఎఆర్‌సి యొక్క అధికారి ద్వారా గెలుపొందిన బిడ్డరుకు స్వాధీనంలోకి తీసుకొన్న సెక్యూర్డ్ అసెట్స్ అప్పగించబడును.
15) ఈ అమ్మకం ప్రకటన ఆంగ్లం మరియు తెలుగు దినపత్రికలలో కూడా జారీచేయబడినది. అమ్మకం ప్రకటన యొక్క ఆంగ్లం మరియు తెలుగు భాషల మధ్య ఏదేని వ్యత్యాసాలు కలిగియున్నట్లైతే, ఆంగ్ల భాషలో ఉన్న ప్రకటనకే ప్రాధాన్యత ఇవ్వబడును.
16) అమ్మకం యొక్క నియమ నిబంధనల ప్రకారం వేలం ఖచ్చితంగా నిర్వహించబడును మరియు కావున బిడ్డరుదారులు తమ బిడ్స్ దాఖలుచేయుటకు సదరు నియమ నిబంధనలను పూర్తిగా జాగ్రత్తగా చదువగలరని సలహా ఇవ్వబడుచున్నది.
17) సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం SARFAESI చట్టం మరియు రూల్స్ 2002 మరియు పైన పేర్కొన్న షరతులలో పేర్కొన్న నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.
18) రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులు దీనిని 30 రోజుల అమ్మకం ప్రకటనగా భావించగలరు. రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులకు సెక్యూర్డ్ అసెట్స్ పై తాకట్టును విడిపించుకొనుటకు మరియు ఈ అమ్మకం ప్రకటన తేది నుండి 30 రోజుల్లోగా పైన చూపినట్లు పూర్తి బాకీని చెల్లించుటకు చివరి అవకాశం కల్పించబడుచున్నది. విఫలం చెందిన విషయంలో, సెక్యూర్డ్ అసెట్ పైన పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం విక్రయించబడును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 20 జూన్, 2016

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సంప్రదించు నం.:+91 91674 94695, 98192 29091

మల్లన్నసాగర్‌కు గుంట భూమి కూడా ఇవ్వం

- సీపీఐ(ఎం) నాయకుల దీక్ష భగ్నం, అరెస్ట్
- సీఎం, మంత్రుల దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-తొగుట

తమకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించకుంటే ప్రాజెక్టుకు గుంట భూమి ఇవ్వబోమని మల్లన్న సాగర్ భూనిర్వాసితులు అన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎంపీ కవితల దిష్టిబొమ్మలను మెదక్ జిల్లా ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామస్తులు దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ... ముంపునకు గురయ్యేవారికి మద్దతు తెలుపడానికి వస్తున్న వారు రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వం అనడం సిగ్గుచేటన్నారు. తమకు పునరావాసం కల్పించి, న్యాయమైన పరిహారం ఇచ్చాకే ప్రాజెక్టు కట్టుకోవాలన్నారు. దీనికోసమే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టుకు అనుకూలంగా ప్రభుత్వం రెండుమూడు జిల్లాల రైతులను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతోందన్నారు. సంగారెడ్డిలో భూనిర్వాసి తులకు మద్దతుగా సీపీఐ(ఎం) నాయకులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలను పోలీసులు భగ్నంచేయడం అన్యాయమన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని నిర్వాసితుల కమిటీ కన్వీనర్ జయరాజ్ డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ఏటిగడ్డ కిష్టాపూర్‌లో రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 21రోజుకు చేరాయి. వేములగట్టులో 13రోజుకు, పల్లెపహాడ్‌లో 12 రోజుకు చేరాయి. తమ గ్రామాన్ని ముంచి మమ్మల్ని ఇబ్బందులు పెట్టొద్దంటూ వేములగట్టులో చిన్నారు లూ దీక్షలో కూర్చున్నారు.

అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని

సంగారెడ్డిలో కలెక్టరేట్ వద్ద భూనిర్వాసితులకు మద్దతుగా దీక్ష చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసినందుకు అంబేద్కర్ విగ్రహానికి గజ్వేల్ డివిజన్ నాయకులు వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. డివిజన్ సీపీఐ(ఎం) కార్యదర్శి జంగం నాగరాజు మాట్లాడుతూ...ప్రాజెక్టుల కోసం సేకరిస్తున్న భూమికి బదులుగా భూమే ఇవ్వాలని కోరారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2013భూసేకరణ చట్టాన్ని పక్కన పెట్టి ఎకరాకు రూ.5.8లక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు.

నేడు హైదరాబాద్‌లో

పోలియో వ్యాక్సిన్ పంపిణీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ నెల 20 నుంచి 26 వరకు హైదరాబాద్ జిల్లాలోని 11 క్లస్టర్లు, రంగారెడ్డి జిల్లాలోని 12 పీహెచ్‌సీల పరిధిలో పల్స్‌పోలియో వ్యాక్సిన్ (ఇనక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్) వేయనున్నారు. ఆరు వారాల నుంచి మూడేండ్లలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేయనున్నట్టు రాష్ట్ర వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్‌లో అంబర్‌పేట్ నాలా ప్రాంతంలో ఇటీవల గుర్తించిన పోలియో వైరస్ కారణంగా టీకాలు వేయాల్సిన చిన్నారుల్లో 2.5 లక్షల మందిని గుర్తించినట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించిన సర్వేను ఇప్పటికే పూర్తిచేసినట్టు తెలియజేసింది. నాలా సంబంధిత ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్‌ను వేయాల్సిందింగా సూచించింది.

పీజీడీఎం-ఈఎం కోర్సు

ప్రవేశపెట్టిన ఈపీటీఆర్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్‌లో ప్రత్యేక పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సును ప్రవేశపెట్టినట్టు ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ బీ కళ్యాణ్‌చక్రవర్తి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం-ఈఎం) కోర్సు రెండేండ్లపాటు చదవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏఐసీటీఈ ఆమోదించిన పూర్తిస్థాయి రెసిడెన్షియల్ పీజీడీఎం-ఈఎం కోర్సును ప్రవేశపెడుతున్నామని తెలిపారు. పరిశ్రమలతో అనుబంధం, సంస్థాగత పరిశోధన, అత్యుత్తమ అధ్యాపక బృందం, కన్సల్టింగ్ అసైన్‌మెంట్లతో కలిపి ఈ కోర్సును రూపొందించామని పేర్కొన్నారు. పర్యావరణ సుస్థిరతను విస్మరించడం అసాధ్యమని పరిశ్రమలు గుర్తించాయని తెలిపారు. 103 దేశాల్లో 27 పరిశ్రమ రంగాల్లో 1000 మందిని ఇంటర్వ్యూ చేస్తే వ్యాపారాల భవిష్యత్ విజయానికి పర్యావరణ సుస్థిరత ఎంతో ముఖ్యమని 97 శాతం మంది అభిప్రాయపడ్డారని యూఎన్ గ్లోబల్ కాంపాక్ట్ అసెంచర్ సీఈఓ స్టడీ పేర్కొన్నారన్నారు. స్వల్పకాలిక ఆర్థిక లక్ష్యాలను మించి ఆలోచించగల మేనేజర్లను వృద్ధి చేయడంలో పీజీడీఎం-ఈఎం ద్వారా ఈపీటీఆర్ఐ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇతర వివరాలకు www.eptri.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

SURANA TELECOM AND POWER LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: 5వ అంతస్తు, సూర్యటవర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003
CIN:L23209TG1989PLC010336

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 యొక్క నియమాలను మరియు సెబీ (లిస్టింగ్ ఒబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 ప్రకారం మరియు నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/5/2013 తేది.4 ఫిబ్రవరి, 2013 మరియు సర్కులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/8/2013 తేది.21 మే, 2013 కలిగిన సెబీ సర్కులర్ నియమాలను అనుసరించి మెసర్స్ భాగ్యనగర్ ఇండియా లిమిటెడ్ (విలీనమైన కంపెనీ) మరియు మెసర్స్ సురన టెలికం మరియు పవర్ లిమిటెడ్ (1వ రిజల్టింగ్ కంపెనీ) మరియు మెసర్స్ భాగ్యనగర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ (2వ రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి నిర్దిష్ట వాటాదారులు మరియు రుణదాతల మధ్యలో ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్‌కు కంపెనీ యొక్క సభ్యుల ఆమోదం కొరుతూ సాధారణ తీర్మానంచే పోస్టల్ బ్యాలెట్ (రిమోట్ ఇ-ఓటింగ్‌తోసహా) ద్వారా ఓటింగ్ నిర్వహించడమైనది.

18 జూన్, 2016న రిజిస్టర్డు ఆఫీస్ వద్ద చైర్మన్ ద్వారా ప్రకటించబడిన 18 జూన్, 2016తేదినాటి స్క్రూటినైజర్ రిపోర్టు ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ (కన్సాలిడేటెడ్ ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలెట్ ఫారాల ద్వారా ఓటింగ్) యొక్క ఫలితాల వివరాలు దిగువ విధంగా ఉన్నాయి :

తీర్మానానికి అనుకూలంగా వచ్చిన ఓట్ల సంఖ్య	1,50,188
తీర్మానానికి వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల సంఖ్య	20,719
అనుకూలంగా వచ్చిన ఓట్ల శాతం	87.88%
వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల శాతం	12.12%

తీర్మానానికి అనుకూలంగా పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఓటింగ్ యొక్క అవసరమైన మెజారిటీతో సాధారణ తీర్మానం ఆమోదం పొందినది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా జారీచేయబడిన నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/5/2013 తేది.4 ఫిబ్రవరి, 2013 మరియు సర్కులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/8/2013 తేది.21 మే, 2013 కలిగిన సర్కులర్లను అనుసరించి ప్రతికూలంగా వచ్చిన ఓట్ల కంటే తీర్మానానికి అనుకూలంగా పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా పోలైన ఓట్లు ఎక్కువ ఉన్నాయి.

For Surana Telecom and Power Limited
సం/-
నరేందర్ సురన
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 18 జూన్, 2016

BHAGYANAGAR INDIA LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: 5వ అంతస్తు, సూర్యటవర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003
CIN:L27201TG1985PLC012449

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 యొక్క నియమాలను మరియు సెబీ (లిస్టింగ్ ఒబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 ప్రకారం మరియు నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/5/2013 తేది.4 ఫిబ్రవరి, 2013 మరియు సర్కులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/8/2013 తేది.21 మే, 2013 కలిగిన సెబీ సర్కులర్ నియమాలను అనుసరించి మెసర్స్ భాగ్యనగర్ ఇండియా లిమిటెడ్ (విలీనమైన కంపెనీ) మరియు మెసర్స్ సురన టెలికం మరియు పవర్ లిమిటెడ్ (1వ రిజల్టింగ్ కంపెనీ) మరియు మెసర్స్ భాగ్యనగర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ (2వ రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి నిర్దిష్ట వాటాదారులు మరియు రుణదాతల మధ్యలో ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్‌కు కంపెనీ యొక్క సభ్యుల ఆమోదం కొరుతూ సాధారణ తీర్మానంచే పోస్టల్ బ్యాలెట్ (రిమోట్ ఇ-ఓటింగ్‌తోసహా) ద్వారా ఓటింగ్ నిర్వహించడమైనది.

18 జూన్, 2016న రిజిస్టర్డు ఆఫీస్ వద్ద చైర్మన్ ద్వారా ప్రకటించబడిన 18 జూన్, 2016తేదినాటి స్క్రూటినైజర్ రిపోర్టు ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ (కన్సాలిడేటెడ్ ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలెట్ ఫారాల ద్వారా ఓటింగ్) యొక్క ఫలితాల వివరాలు దిగువ విధంగా ఉన్నాయి :

తీర్మానానికి అనుకూలంగా వచ్చిన ఓట్ల సంఖ్య	13,68,856
తీర్మానానికి వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల సంఖ్య	1,86,674
అనుకూలంగా వచ్చిన ఓట్ల శాతం	88%
వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల శాతం	12%

తీర్మానానికి అనుకూలంగా పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఓటింగ్ యొక్క అవసరమైన మెజారిటీతో సాధారణ తీర్మానం ఆమోదం పొందినది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా జారీచేయబడిన నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/5/2013 తేది.4 ఫిబ్రవరి, 2013 మరియు సర్కులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/డిఐఎల్/8/2013 తేది.21 మే, 2013 కలిగిన సర్కులర్లను అనుసరించి ప్రతికూలంగా వచ్చిన ఓట్ల కంటే తీర్మానానికి అనుకూలంగా పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా పోలైన ఓట్లు ఎక్కువ ఉన్నాయి.

For Bhagyanagar India Limited
సం/-
దేవేంద్ర సురన
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 18 జూన్, 2016

GAYATRI PROJECTS LIMITED
GAYATRI
రిజిస్టర్డు & కార్పొరేషన్ ఆఫీస్: 6-3-1090, బి-1, టిఎస్ఆర్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-082, తెలంగాణ, ఇండియా
Tel: +91-40 2331 0330, 2331 4284, 2331 4296, Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN : L99999TG1989PLC057289

14 మే, 2016 తేదినాటి నోటీసు ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా నిర్వహించిన ఓటింగ్ ఫలితాల ప్రకటన

కంపెనీస్ (మేనేజ్‌మెంట్& అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 22తో చదవగల కంపెనీల చట్టం, 2013 ("ది చట్టం") యొక్క విభాగము 110 అనుసరించి దిగువ పేర్కొన్న ఐటంల కొరకు 14 మే, 2016 తేదినాటి నోటీసు ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఉన్నవాటిని కంపెనీ యొక్క సభ్యులు ఆమోదించారు.
మెసర్స్ గాయత్రి డొమిసైల్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 100% షేర్‌హోల్డింగ్ కొనుగోలుకు మరియు తద్వారా దీనితోఒక కంపెనీ యొక్క పూర్తి స్వంతమైన సబ్సిడరీ అగును.
17 జూన్, 2016 తేదినాటి స్క్రూటినైజర్ రిపోర్టు ఆధారంగా, దిగువ కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద శనివారం 18 జూన్, 2016న మ.3.30గం.లకు పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు ప్రకటించబడినవి.

SEBI (లిస్టింగ్ ఒబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44(3) ప్రకారం ఓటింగ్ ఫలితాల వివరాలు.

ఏజిఎం/ఈజిఎం తేది:	పోస్టల్ బ్యాలెట్ నోటీసు తేది.14 మే, 2016
రికార్డు తేదినాటికి మొత్తం వాటాదారుల సంఖ్య	7162
నేరుగా లేదా ప్రాక్సీ ద్వారా మీటింగ్‌లో హాజరైన వాటాదారుల సంఖ్య	వర్తించదు
విడియో కాన్ఫరెన్స్ ద్వారా మీటింగ్‌కు హాజరైన వాటాదారుల సంఖ్య	వర్తించదు
అవసరమైన తీర్మానాలు: (సాధారణ/ప్రత్యేక)	ప్రత్యేక
అజెండా/తీర్మానంలో ఆసక్తిగల ప్రమోటర్/ప్రమోటర్ గ్రూప్	-

కెటగిరి	ఓటింగ్ విధానం	నిర్వహించిన వాటాల సంఖ్య 1	పోలైన ఓట్ల సంఖ్య 2	బాకీయున్న వాటాలపై పోలైన ఓట్ల శాతం (3)=[(2)/(1)]*100	అనుకూలంగా పోలైన ఓట్ల సంఖ్య 4	ప్రతికూలంగా వచ్చిన ఓట్ల సంఖ్య 5	అనుకూలంగా పోలైన ఓట్ల శాతం (6)=[(4)/(2)]*100	పోలైన ఓట్లపై ప్రతికూల ఓట్ల శాతం (7)=[(5)/(2)]*100
ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్	ఇ-ఓటింగ్ పోల్ పోస్టల్ బ్యాలెట్ (ఒకవేళ వర్తిస్తే)	16830942 16830942 16830942	16830942 0 0	100.00 0 0	16830942 0 0	0 0 0	100.00 0.00 0.00	0.00 0.00 0.00
	మొత్తం	16830942	16830942	100.00	16830942	0	100.00	0.00
పబ్లిక్-ఇన్‌స్టిట్యూషన్స్	ఇ-ఓటింగ్ పోల్ పోస్టల్ బ్యాలెట్ (ఒకవేళ వర్తిస్తే)	14629766 14629766 14629766	2572857 0 0	17.58 0 0	2572857 0 0	0 0 0	100.00 0.00 0.00	0.00 0.00 0.00
	మొత్తం	14629766	2572857	17.58	2572857	0	100.00	0.00
పబ్లిక్-నాన్ ఇన్‌స్టిట్యూషన్స్	ఇ-ఓటింగ్ పోల్ పోస్టల్ బ్యాలెట్ (ఒకవేళ వర్తిస్తే)	3989672 3989672 3989672	25739 0 2296	0.65 0.00 0.06	25739 0 2271	0 0 25	100.00 0.00 98.91	0.00 0.00 1.088
	మొత్తం	3989672	28035	0.70	28010	25	98.91	1.088
మొత్తం		35450380	19431834	54.81	19431809	25	99.99	0.0001

ప్రత్యేక తీర్మానానికి అనుకూలంగా పోలైన ఓట్ల సంఖ్య 19431809 (మొత్తం చెల్లుబాటగు ఓట్లలో 99.99%). కావున, అవసరమైన మెజారిటీతో వాటాదారుల ద్వారా ప్రత్యేక తీర్మానం ఆమోదం పొందింది.

బోర్డు ఆదేశాను సారం
For Gayatri Projects Limited
సం/- (టి.వి.సందీప్ కుమార్ రెడ్డి)
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 18.06.2016
ప్రదేశం: హైదరాబాద్